జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం 29 డిసెంబర్ 2024



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి...



# ఇందిరమ్మ ఇళ్ల డేటా ఎంట్రీ సమస్యకు పరిష్కారం



అవసరం మన ఆలోచనలకు పదును పెడుతుంది. ఆవిష్కరణలవైపు అడుగులు వేయిస్తుంది. సమస్యలకు పరిష్కార మార్గం వెతుకుతుంది. ప్రపంచంలో చాలా వరకు ఇలా ఆవిష్కృతమైనవే. ఏదైనా ఆవిష్కరించాలి అంటే.. అందుకు సైంటిస్టే కానవసరం లేదు. అవసరం మన ఆలోచనలకు పదును పెడుతుంది. సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా ఆలోచింప జేస్తుంది. ఈ క్రమంలో ఆవిష్కరణలవైపు అడుగులు వేయిస్తుంది. సృష్టిలో కొన్ని సహజ సిద్ధంగా పరిష్కార మార్గాలు చూపితే.. చాలా సమస్యలకు మనిషే పరిష్కారం కనుగొన్నాడు. అందుకే ఆది మానవుల కాలం నుంచి ఆధునిక మానవుడిగా ఎదగగలిగాడు. ఇక నేటి తరం యువత సమస్యల పరిష్కారానికి అనేక మార్గాలు కనిపెడుతోంది. పిల్లలు కూడా తమ మెదడుకు పదును పెట్టి ఆవిష్కరణలు చేస్తున్నారు. చదువుకున్న జ్ఞానంతో కొత్త కొత్త ఆవిష్కరణలతో ప్రతిభ కనబరుస్తున్నారు. రెండేళ్ల క్రితం వేములవాడకు చెందిన బాలుడు ధాన్యం బస్తాల్లోకి ఎత్తే చిన్న పరికరం తయారు చేశాడు. దీంతో తన తండ్రి సమస్యకు పరిష్కారం కొనుగొన్నాడు.ఇక ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ పని తప్పించుకుందామని చూస్తారు. కరెంటు పోయినా, ఇంటర్నెట్ అవాంతరాలు ఏర్పడినా ఖాళీగా ఉంటారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నా మేం ఏం చేయాలని ఎదురు ప్రశ్నిస్తారు. అయితే అందరూ అలాగే ఉండాటారని కాదు. కొంత మంది తీరుతో అందరూ అపవాదు ఎదుర్కొంటున్నారు. అయితే తెలంగాణలో ఓ పంచాయతీ కార్యదర్శి మాత్రం సాకులు చెప్పి తప్పించుకోకుండా సమస్యకు పరిష్కారం కనుగొని విధులు సక్రమంగా నిర్వహిస్తున్నాడు.మంథని మండలం ఉప్పట్ల పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్నారు. గ్రామంలో సెలఫోన్ సిగ్నల్ సక్రమంగా ఉండడం లేదు. దీంతో తరచూ ౦౦అవాంతరాలు కలుగుతున్నాయి. సర్వే ఆలస్యం అవుతోంది. - మిగతా 2లో

# క్రైస్తవులకు అండగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఎల్ఏ మట్టా



క్రైస్తవులకు అండగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం సిద్ధారం రోడ్ లో గల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రైస్తవులు అందరూ ఏకతాటిపై ఉండాలని,వర్గ విభేదాలు లేకుండా చూసుకోవాలని, మీ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, మీలో కొంతమందిని కూడా తీసుకెళ్లి మీ సమస్యలు పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసినారు.



## ఆస్తి కోసం ఇంత తెగిస్తారా

**కరీంనగర్ :** రక్తం పంచుకుని పుట్టిన బిడ్డలు కాకున్నా కంటికి రెప్పలా చూసుకుంటారని కలలు కన్నదా తల్లి.. కాటికి చేరిన తరువాత కూడా కన్న తల్లిలా అంత్యక్రియలు చేస్తారనుకుంది. అంతిమ ఘడియల్లో ఎలాంటి జీవనం సాగించిందో ఏమో కానీ చివరకు అంత్యక్రియలకు కూడా నోచుకోలేకపోయిందా అవ్వ.. ఆస్తిపాస్తులు పంచుకునే వరకు బాగానే ఉన్నా అవసాన దశకు చేరుకున్న ఆమెపై పెంచుకున్న బిడ్డలు చూపిన వివక్ష స్థానికులను కలిచి వేసింది. ఆస్తులు సగం సగం పంచుకున్నందున నెలకొకరు అవ్వకు ఇంత బువ్వ పెట్టాలని నిర్ణయించుకున్నారు. అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువు ఒడిలో చేరిన ఆమె శవాన్ని కనీసం సొంత ఇంటిలోకి కూడా తీసుకెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. జగిత్యాల జిల్లా కేంద్రంలో హృదయ విదారకరంగా చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికులను విస్మయపరిచింది.జగిత్యాల పట్టణంలోని సాదుల సత్తవ్వ (85) భర్త లక్ష్మణ్ 20 ఏళ్ల క్రితం మరణించాడు. వీరికి పిల్లలు లేకపోవడంతో సత్తవ్వ తోటి కోడలు కొడుకులనే తన కొడుకులుగా భావించింది. తన ఆస్తులు కూడా వారిద్దరికి పంచి ఇచ్చింది. సొంత ఇంటితో పాటు పట్టణంలో ఉన్న భూమిని కూడా వారికి ముట్టజెప్పిన సత్తవ్వను వాయిదాల పద్దతిలో పెంపుడు కుమారులిద్దరూ నెలకొకరి చొప్పున చూసుకుంటున్నారు. అయితే ఇటీవలే అనారోగ్యం బారిన పడిన సత్తవ్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. ఆమె మృతదేహాన్ని అంబులెన్స్‌లో సొంత ఇంటికి తీసుకొచ్చినప్పటికీ ఇంటికి తాళం వేసి ఉండడంతో కొన్ని గంటల పాటు అలాగే ఉంచారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకుని ఇంటికి వేసిన తాళం పగలగొట్టించి సత్తవ్వ శవాన్ని లోపల ఉంచారు. అయితే ఓ పెంపుడు కొడుకు ఇంట్లో నెల రోజుల్లో వివాహం ఉన్న కారణంగా తన ఇంటికి తీసుకెళ్లలేకపోతున్నానని వివరించగా, మరో కొడుకు అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడం స్థానికులను విస్మయపరచింది. సత్తవ్వ ఆస్తి విషయంలో రాజీ పడకుండా వాటా తీసుకున్న పెంపుడు కొడుకు కనీసం ఆమెను చివరి చూపు చూసేందుకు కూడా రాకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఘటనా స్థలానికి చేరుకున్న మహిళా ఎస్సై గీతారెడ్డి సత్తవ్వ పెంచుకున్న ఓ కుమారునికి ఫోన్ చేసినప్పటికీ ఆయన మాత్రం సత్తవ్వ మృతదేహం వద్దకు రావడానికి నిరాకరించాడు. పెంచుకున్న తల్లి చనిపోతే కూడా ఇలా వ్యవహరించడం ఏంటని ఎస్సై మందలించినా కూడా అతనిలో మార్పు రాలేదు. చనిపోయిన శవాన్ని ఇలా వదిలేసి వెళ్లడం సమంజసం కాదని, భవిష్యత్తు తరాలకు ఇచ్చే సందేశం ఇదేనా అని వ్యాఖ్యానించినప్పటికీ ఆయన మాత్రం స్పందించలేదు.

## ఇందిరమ్మ ఇళ్ల డేటా ఎంట్రీ సమస్యకు పరిష్కారం..

-మొదటిపేజీ తరువాయి

దీంతో ఆయనకు వినూత్న ఆలోచన చేశాడు. ఎత్తయిన ప్రాంతంలో ఉంటే సిగ్నల్ సమస్య ఉండడం లేదని గుర్తించాడు. దీంతో తన సెల్‌ఫోన్‌ను కర్రకు కట్టి.. ఎత్తుగా ఉంచుతున్నాడు. దాని వైపై ఆన్‌చేసి.. మరో సెల్‌ఫోన్‌లో ఇందిరమ్మ యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నాడు. దీంతో సర్వే పని చకచకా జరుగుతోంది. గ్రామంలో సర్వేకు 390 దరఖాస్తులు రాగా, పది రోజుల్లో 230 దరఖాస్తులు సర్వే చేశారు. మరో 170 ఇళ్లు సర్వే చేయాల్సి ఉందని కార్యదర్శి తెలిపారు.

# నేతలకు లీగల్ సపోర్ట్



**హైదరాబాద్ :** పుష్కర కాలం ఉద్యమం. పదేళ్ల పాలన..ఇప్పుడు ఏడాది పాటు అపోజిషన్ రోల్. ఇది బీఆర్ఎస్ హిస్టరీ. కానీ ఉద్యమంలో కూడా ఫేస్ చేయనన్ని కేసులు ఎదుర్కొంటున్నారు ఆ పార్టీ నేతలు. అధికార పార్టీ మీద దూకుడు మీద పోరాడుతోన్న నేతలందరికీ వరుస చిక్కులు వచ్చి పడుతున్నాయి. దీంతో పార్టీ పరంగా లీగల్ సపోర్ట్ ఇవ్వాలని భావిస్తోంది గులాబీ అధిష్ఠానం. పోలీస్ కేసుల నుంచి నేతలకు రిలీఫ్ కలిగించేందుకు స్పెషల్ లీగల్ టీమ్‌తో భరోసా కల్పిస్తోంది.క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గులాబీ నేతల వరకు అందరూ పోలీస్ కేసులతో సతమతం అవుతున్నారు. సోషల్ మీడియా పోస్టులు..బహిరంగ స్టేట్‌మెంట్లు ఇచ్చినా ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు గులాబీ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద పోరాడుతోన్న తమ పార్టీ నేతలను పోలీసు కేసులతో బెదిరించే ప్రయత్నం జరుగుతోందని బీఆర్ఎస్ మండిపడుతోంది.పార్టీ కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ఇప్పటికే కేసులు ఎదుర్కొంటున్నారు. లగచర్ల ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి జైలుకు వెళ్లారు. బెయిల్‌పై వచ్చిన తర్వాత ఆయన మరోసారి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంతో నరేందర్ రెడ్డిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు రెడీ అవుతున్నారట.తెలంగాణ ఉద్యమ సమయం నుంచి గులాబీ పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో మిగిలిన రాజకీయ పార్టీల కంటే ఎంతో ముందుండే వారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా అధికార పార్టీ నేతలుగా అదే దూకుడును ప్రదర్శించారు. దాదాపు 12 ఏళ్లపాటు ఉద్యమంలో పదేళ్లు ప్రభుత్వంలో గులాబీ నేతలు హల్చల్ చేశారు. అయితే పార్టీ ఓటమితో ప్రతిపక్షంలోకి వచ్చిన ఏడాదిలోపే కీలక నేతలంతా సైలెంట్ అయిపోయారు. ఉద్యమ సమయం నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరించిన ఎంతోమంది యువనేతలు ప్రభుత్వంపై దూకుడుగా పోరాడేందుకు వెనకడుగు వేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.పార్టీలో, ప్రభుత్వంలో చక్రం తిప్పిన నేతలు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండటం తీవ్ర చర్చకు దారితీస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు అన్నీ అనుభవించిన ఆ నేతలు ఇప్పుడు సైలెంట్ కావడం వెనుక కారణాలు ఏమిటన్న గుసగుసలు గులాబీ నేతల్లో వినిపిస్తున్నాయి. ఈ సమయంలో నేతలు సైలెంట్‌గా మారడంతో..గులాబీ పార్టీ కూడా రూటు మార్చింది. పార్టీ నేతలకు చట్టపరంగా ఇబ్బందులు ఎదురైనా వారికి అండగా ఉండాలన్న నిర్ణయానికి వచ్చింది.లగచర్ల ఘటనలో జైలుకెళ్లిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహా రైతులకు న్యాయ సహాయం అందజేసింది పార్టీ. లీగల్ సెల్ బాధితుల పక్షాన భరోసా కల్పిస్తూ అండగా నిలబడుతుంది. అయితే పార్టీ లీగల్ సెల్‌ను మరింత పటిష్టం చేయాలని గులాబీ బాస్ ప్రత్యేక దృష్టి పెట్టారట. అవసరమైతే కీలక కేసుల్లో అత్యున్నత స్థాయి న్యాయవాదులను కూడా నియమించుకోవాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారట.ఇటీవల కేటీఆర్‌పై నమోదైన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఢిల్లీకి చెందిన న్యాయవాదిని పార్టీ ఎంగేజ్ చేసింది. కేటీఆర్‌కే కాదు పార్టీకి చెందిన ఏ నేతకు కేసుల పరంగా ఇబ్బందులు వచ్చినా లీగల్‌గా అన్ని విధాలుగా అండగా నిలవాలని భావిస్తోందట. ప్రభుత్వంపై పోరాటం చేసే క్రమంలో కేసులు నమోదైతే..లేక స్కాంలు, అక్రమాలు అంటూ ఇబ్బందులు ఎదురైతే న్యాయస్థానం తలుపు తట్టడమే అస్త్రమని భావిస్తుంది గులాబీ పార్టీ.పార్టీ లీగల్ సెల్‌కు ఇప్పటికే రూ. 10కోట్లు కేటాయించారు గులాబీ బాస్. అవసరమైతే మరిన్ని నిధులు ఇచ్చేందుకు కూడా రెడీగా ఉన్నారట. అంతేకాదు ఢిల్లీ స్థాయిలో కూడా లాయర్లను హైర్ చేసుకోవాలని..న్యాయపోరాటం విషయంలో వెనక్కి తగ్గొద్దని చెప్తున్నారట. ఒకవేళ తాము బయటికి వస్తే పాత కేసులు..గతంలో చేసిన దందాల వెలుగులోకి వస్తాయని భయపడుతున్న నేతలకు లీగల్ ఫైట్‌తో భరోసా కల్పించి..పార్టీని స్ట్రాంగ్‌గా ఉంచాలని భావిస్తున్నారట కేసీఆర్.అందుకే రాబోయే నాలుగేళ్లు ఓ వైపు ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే.. కేసులు నమోదైతే న్యాయ పోరాటానికి కూడా సిద్ధంగా ఉండాలని ఫిక్స్ అయ్యారట. చూడాలి మరి గులాబీ బాస్ వ్యూహం ఎంతవరకు సక్సెస్ అవుతుందో.

## జనవరి 6 లోపు మైనారిటీలు వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

**-జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జనవరి 6 లోపు మైనారిటీలు వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో అర్హులైన మైనార్టీలు (ముస్లిం, సిక్కు, బౌద్ధులు, జైనులు పార్సికులు) నుండి వివిధ రంగాలలో వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 18-35 సంవత్సరాల లోపు ఇంటర్ ఆపైన చదివిన అర్హులైన మైనార్టీలు హార్డ్వేర్ అండ్ నెట్వర్కింగ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ రంగాలలో మూడు నెలల కాల పరిమితి గల వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు సమర్పించాలని, మైనారిటీల వార్షికాదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షా యాభై వేల లోపు ఉండాలని తెలిపారు. అర్హత గల మైనారిటీ అభ్యర్థులు కలెక్టరెట్ రెండవ అంతస్తు లోని ఎస్-29 లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, ఖమ్మం కార్యాలయంలో జనవరి 6 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తుతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత పరచాలని, ఇతర వివరాలకు 9704003002 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దెందుకూరు శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో కోలాట బృందం చే కోలాటం

డిసెంబర్ 29 , ప్రజా జ్యోతి:



మండల పరిధిలోని దెందుకూరు గ్రామం లోని దెందుకూరు గ్రామ వాసులు గత కొన్ని రోజులుగా ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొర్సుమల్లి గ్రామానికి చెందిన కోలాట కళాకారుడు తెనాలి నాగరాజు చే గత కొన్ని రోజులుగా దెందుకూరు గ్రామంలో కోలాటం అడటం నేర్చుకుని ఈరోజు గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయంలో కోలాటంఅడటం నిర్వహించినారు ఈ కోలాట కార్యక్రమాన్ని గ్రామ ప్రజలకు కోలాటంఅడటం నేర్పినందుకు దెందుకూరు గ్రామ కోలాటం కళాకారులు మరియు గ్రామ ప్రజలు తెనాలి నాగరాజు కి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో.నా శ్రీ కోదండరామ స్వామి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## జాగ్రత్తగా వాహనాలు నడపండి క్షేమంగా ఇంటికి చేరుకోండి.

-ఎస్సై ఎన్, రాజారాం.

కారేపల్లి, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి:




కారేపల్లి ఇల్లెందు ప్రహదాన రహదారి మార్గంలో గతంలో అనేక రహదారి ప్రమాదాలు జరిగినాయి, అనేకమంది క్షతగాత్రులుగ అయినారు. వాటితోపాటు శుక్రవారం 27వ తారీకు నాడు జరిగిన రెండు వాహన ప్రమాదంలో ఇరువురు మరణించినారు, నలుగురు గాయపడినారు. ప్రమాదాలన్నిటిని పరిగణలోకి తీసుకొని వాహనదారుల శ్రేయస్సు కొరకు కారేపల్లి ఎస్సై ఎన్ .రాజారాం ఆధ్వర్యంలో కారేపల్లి నుంచి ఇల్లందు వెళ్లేటువంటి దారిలో అక్కడక్కడ స్టాపర్స్ రేడియం స్టిక్కర్స్ అతికించి పెట్టడం జరిగిందది. వాహనదారులు తప్పకుండా ఈ సూచికలను గమనించి వాహనాన్ని జాగ్రత్తగా నడిపి క్షేమంగా గమ్యస్థానానికి చేయగలరని ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

**-ఎంపీ ఓ,ఏమ్. రవీంద్ర ప్రసాద్.**

కారేపల్లి, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి:



మండల పరిధిలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు వైద్య సిబ్బంది చేపడితే వ్యాధులను నియంత్రించవచ్చని స్పెషల్ అధికారి ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వార్షిక ప్రణాళిక సంబంధించి ప్రత్యేక సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించటంతోపాటు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం పల్లె దబాఖానాలకు 104రకాల మందులను సరఫరా చేస్తుందన్నారు. సమావేశంలో వైద్యులు జి. తులసీదాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ కోసం జాగ్రత్తలు తీసుకుంటే రోగాలను నివారించవచ్చున్నారు. దగ్గు జలుబు వస్తుందన్న క్రమంలో రాత్రి సమయాల్లో పెరుగు తీసుకోకపోవటం మంచిదన్నారు.ఆరోగ్య కార్యకర్తలు ఇంటి ఇంటికి తిరిగి తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కళావతి, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు టి. అనంతమ్మ, జమీల బేగం, మమత, ఏఎన్ఎం ,ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై దృష్టి సారించాలి

**-ఎంపీ ఓ, ఎం రవీంద్ర ప్రసాద్.**

కారేపల్లి డిసెంబర్ 29 , ప్రజా జ్యోతి:



గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూరే ఇంటి పన్ను వృత్తి పన్నులను ప్రజల సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సింగరేణి మండల పంచాయతీ అధికారి ఏం.రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఎంపీ ఓ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది ప్రధానంగా పారిశుధ్యం పైనే దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, చెరువు కట్ట ప్రాంతాల్లో సోమవారం మరం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని ఆదేశించారు. ప్రధానంగా రహదారుల ప్రక్కన డ్రైనేజీకి ముందు భాగంలో రాళ్లు చెత్త చెదారం తొలగించాలని సిబ్బందికి తెలిపారు. గ్రామపంచాయతీకి నిధుల విడుదల ఆలస్యమవుతున్నందున స్థానికంగా దాతల సహకారంతో చిన్న చిన్న పనులు చేయించుకోవాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్, ఉప సర్పంచ్ భాగం వెంకట అప్పారావు ,బట్టు నరసయ్య, అంగన్వాడీ టీచర్లు తుమ్మలపల్లి అనంతమ్మ ,జమీల బేగం, మమత ,ఏఎన్ఎం ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది సేతురాజుపల్లి నాగేశ్వరావు, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు అండగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఎల్ఏ మట్టా





**-క్రైస్తవులంతా ఏకతాటిపై ఉండండి... అండగా ఉంటాం.**

**-క్రైస్తవుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా...ఎంఎల్ఏ మట్టా.**

సత్తుపల్లి డిసెంబర్28 ప్రజా జ్యోతి.

క్రైస్తవులకు అండగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం సిద్ధారం రోడ్ లో గల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రైస్తవులు అందరూ ఏకతాటిపై ఉండాలని,వర్గ విభేదాలు లేకుండా చూసుకోవాలని, మీ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, మీలో కొంతమందిని కూడా తీసుకెళ్లి మీ సమస్యలు పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసినారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులు సంతోషంగా ఉండేందుకు, క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రేమ విందును ఏర్పాటు చేశారని,ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండేందుకు,ఈ విందు ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రతి ఒక్కరు లబ్ధి పొందవచ్చు అని, ఏ సమస్య ఉన్న చెప్పుకునే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని, ఏ ఇబ్బంది వచ్చినా తెలియజేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు,గాదే చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కమల్ పాషా, మానుకోట ప్రసాద్,మట్టాచెన్నారావు, వంగరి రాకేష్,రఫీ,మౌలాలి వినుకొండ కృష్ణ, పాస్టర్లు క్రైస్తవులు పాల్గొన్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించిన తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు బి రవీంద్ర నాయక్







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శనివారం డాక్టర్ బి.రవీంద్ర నాయక్ తెలంగాణ వైద్య ఆరోగ్య సంచాలకులు ఖమ్మం జిల్లా లో మామిళ్లగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. మొదటిగా అర్బన్ హెల్త్ సెంటర్ అన్ని గదులను చూసి, ఫార్మసీ లో గల బిన్ కార్డ్స్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి మందుల వివరాలను, రోజు వారి రోగులకు ఇచ్చే మందుల వివరాలను, %వ% ఔషది ద్వారా ఇండెంట్, రోగులకు సరిపడా మందులను, అవుట్ పేషెంట్ రిజిస్టర్ ప్రకారం బ్యాలెన్స్ చెక్ చేశారు స్టోర్ మైంటైన్ సంతృప్తి వ్యక్తం చేసి, ల్యాబ్ ను పరిశీలించి ఏ ఏ పరీక్షలు చేస్తున్నారు అడిగి రిజిస్టర్ చెక్ చేశారు. అలాగే టీ హబ్ కు శాంపిల్ పంపిస్తున్నారా అని అడిగారు. రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేసి, బెడ్ లను పరిశీలించి పేషెంట్ తో మాట్లాడారు. అనంతరం జిల్లా ప్రోగ్రాం అధికారులు, అర్బన్ హెల్త్ సిబ్బంది తో రివ్యూ మీటింగ్ నిర్వహించి మాట్లాడుతూ, వైద్యాధికారి, స్టాఫ్ నర్స్, ఫార్మాసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్, డి ఈ ఓ ల విధులు,ఏ విధమైన సేవలు అందిస్తున్నారో అడిగి అవుట్ రిచ్ సెషన్స్ నందు జరిగే సేవలను పరిశీలించి తగు సూచనలు చేశారు. తదనంతరం మాతా శిశు సంక్షేమంలో ఎర్లీ రిజిస్ట్రేషన్, ఏ ఎన్ సి చెకప్, అనేమియా గుర్తింపు తగు సేవలు బర్త్ ప్లాన్ గురించి చేసిన సేవలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్డేట్ చేసే విధానం ప్రోగ్రాం అధికారి ని అడిగి అన్ని ఇండికేటర్లలో జిల్లా ను ముందుంచాలని చెప్పారు. అలాగే వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమంలో గల (9)కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో నిబద్ధత తో అమలు జరిపి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని చెప్పారు. సంక్రమణ వ్యాదుల పట్ల నిబద్ధత తో సేవలు అందించాలని, టీ బి ని అరికట్టడంలో సిబ్బంది నివారణ కార్యక్రమాలు జరిపి, ప్రతి ఇంటికి వెళ్లి అన్ని కార్యక్రమాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐ ఈ సి ) ఎంతో ముఖ్యమని దీని ద్వారా ప్రజలలోకి ప్రతి కార్యక్రమాన్ని తీసుకొని వెళ్లి అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి పీ హెచ్ సి లో బయో మెడికల్ వేస్టేజ్, శానిటేషన్ కార్యక్రమాలు అమలు చేయాలని,ఆసుపత్రి కాన్పులు పెంచాలని, ఆలోపటికి యాక్ట్ నిబంధనలు పాటించే విదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నడపాలని, పేద ప్రజలకు వైద్యం అందేవిదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు ప్రకారం నడపాలని చెప్పారు. ముక్యంగా ఫైర్ సేఫ్టీ విధానాలను అమర్చాలని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ లో ప్రతి ఉద్యోగి తమకు నిర్దేశించిన పనిని చేయటంలో అలసత్వం ప్రదర్శించారాదనీ వైద్యులు, సిబ్బంది మంచిగా పని చేసి జిల్లాకు, శాఖకు మంచి పేరు తెచ్చి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ రామారావు, డాక్టర్ వెంకటరమణ, డెమో సాంబశివరెడ్డి, వైద్యులు డాక్టర్ చైతన్య మరియు సిబ్బంది పాల్గిన్నారు.

## వనమా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే...మట్టా

సత్తుపల్లి డిసెంబర్28 ప్రజా జ్యోతి.



మండల పరిధిలోని గౌరి గూడెం గ్రామానికి చెందిన వనమారెడ్డి హరికృష్ణ రెడ్డి ఇటీవల మృతి చెందినారు. శనివారం ఆయన దిశ దినకర్మ కావడంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని,కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా,మందపాటి ముత్తారెడ్డి,నాగిరెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, గండ్ర విజయ సారధి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఇంటి పన్నులు 100% వసూలు చేయాలి అదనపు కలెక్టర్ శ్రీజ

-ఇందిరమ్మ ఇండ్లు సర్వే సక్రమంగా జరగాలి...శ్రీజ.

సత్తుపల్లి డిసెంబర్28 ప్రజా జ్యోతి.



ఇంటి పన్నులు 100% వసూలు చేయాలని,జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. శనివారం మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్నులు వసూలు చేసి సంబంధిత అకౌంట్ లో జమ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా జరగాలని, అక్రమాలు జరిగితే ఉపేక్షించేది లేదని త్వరగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలకు అవసరమైన మొక్కలను నర్సరీలలో అందుబాటులో ఉంచి,రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఆమె వెంట డివిజనల్ అధికారి రాంబాబు, ఎంపీడీవో చిన్న నాగేశ్వరావు,ఎంపీఓ కృష్ణ, సెక్రెటరీ సీతారాములు వున్నారు.

## వైభవంగా వివేకానంద భక్త సమ్మేళనం... పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా







సత్తుపల్లి డిసెంబర్28 ప్రజా జ్యోతి.

రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ 6వ భక్త సమ్మేళనం కార్యక్రమాన్ని పట్టణంలోని మాధురి ఫంక్షన్ హాల్లో కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. ముందుగా పోస్ట్ ఆఫీస్ రోడ్డు నుంచి, మెయిన్ రోడ్డు మీదుగా మాధురి ఫంక్షన్ హాల్ వరకు పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలు చిన్నారులు, ఉపాధ్యాయులు, యాజమాన్య ఆధ్వర్యంలో, స్వామి వివేకానంద పీఠం మిషన్ స్వామీజీలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఫంక్షన్ హాల్ లో వివేకానంద వారోత్సవ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు భక్తులు హాజరైనారు. ఈ ఆమె సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద స్థాపించిన రామకృష్ణ మిషన్ పీఠం ఆధ్వర్యంలో,సేవా కార్యక్రమాలు,ప్రజలు కలుగుతున్న ఆరోగ్య కార్యక్రమాల,గురించి తెలియజేశారు.స్వామి వివేకానంద ప్రపంచ మానవ ప్రజలకు నేర్పిన పాఠాలు, తెలుగులో సూక్తులు, జ్ఞాన ఉపదేశాలు,జ్ఞాన ప్రబోధాలు, ఈనాటి సమాజ విద్యార్థిని,విద్యార్థులు ఎలా నడుచుకోవాలి అనే అంశంపై ఆమె ప్రసంగించారు. ఆయన ఆచరణలు నేటి సమాజంలో స్పూర్తిగా తీసుకొని, ముందుకు సాగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వామీజీలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,కమల్ పాషా, రఫీ, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, వినుకొండ కృష్ణ,పవన్, కొప్పుల నరేందర్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## కారేపల్లి శివాలయంలో ఘనంగా శని త్రయోదశి పూజలు

కారేపల్లి, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి :



సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో గల శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ శివాలయంలో శనివారం ఘనంగా శని త్రయోదశి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగ సాయి శర్మ ఆధ్వర్యంలో భక్తులు నవగ్రహ, శనీశ్వర పూజలు చేశారు. అనంతరం నవగ్ర, శనీశ్వర శాంతి హెూమం నిర్వహించారు. ఆలయంలోని శివలింగానికి పంచామృతంతో అభిషేకం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం వెంకటేశ్వర శర్మ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తిపై కేసు నమోదు

**కల్లూరు డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):**

పేకాట ఆడుతుండగా అదుపులోకి తీసుకున్న వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు.ఎస్సై డి హరిత తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బత్తులపల్లి గ్రామ శివారులో గల అడవిలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో హుటాహుటిన తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని అందర్ బహార్ పేకాట ఆడుతున్న మహమ్మద్ అనీఫ్ పాషాతో పాటు ఐదు మోటర్ సైకిళ్ళు,రూ.7380 రూపాయల నగదు,103 పేక ముక్కలు స్వాధీన పరుచుకున్నామని మరి కొంతమంది పారిపోయారని తెలిపారు.అదుపులోకి తీసుకున్న వ్యక్తిని,స్వాధీనపరుచుకున్న వస్తువులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె అన్నారు.

# మెడికల్ క్యాంపును ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ సోదా..




**డిసెంబర్28 ప్రజా జ్యోతి.**

పరకాల మున్సిపల్ లోని 20వ వార్డు లో ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ. అనంతరం వారు మాట్లాడుతూ పరకాల పట్టణంలోని ప్రజలందరూ ఈ ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య చికిత్సలు ఈ హాస్పిటల్ సౌకర్యం ఉన్నదని. ఈ మెడికల్ క్యాంపులో సర్జికల్ అంకలాజిస్ట్, హిపటో క్యాన్సర్, గ్యాస్ట్రో, ఎంటరాలజీ, లివర్ వ్యాధిల కొరకు వైద్య చికిత్సలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్ ఏకు రాజు, మాజీ ఎంపీపీ ఎన్కతల్ల రవీందర్, స్పెషలిస్ట్ డాక్టర్లు తిప్పని అవినాష్, మద్ది నారాయన్, తిప్పని సువిత్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి మురళీకృష్ణ కు గౌరవ డాక్టరేట్.






**సత్తుపల్లి డిసెంబర్28 ప్రజా జ్యోతి .**

స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్టులో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న పంతంగి మురళీకృష్ణ కు ఈ 69 న్యూస్ ఛానల్ ద్వారా సామాజిక సేవలో భాగస్వాములు అవ్వడం ద్వారా గౌరవ డాక్టరేట్ పొందడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ శనివారం తెలియజేశారు. పంతంగి మురళీకృష్ణ గత 22 సంవత్సరాలుగా ఇంగ్లీష్ సబ్జెక్టులో సత్తుపల్లి,పరిసర ప్రాంతాలలో వివిధ ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తూ, పలువురి మన్నలను పొందారు.2016 సంవత్సరం నుండి ఈ 69 న్యూస్ ఛానల్ ద్వారా సామాజిక సేవలో భాగస్వాములై,వివిధ సంస్థలలో విద్యార్థులకు సామాజిక సేవ దృక్పథాన్ని కల్పించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంతరించిపోతున్న నాటి కళలను గుర్తించి, వెలుగులోనికి తీసుకురావాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో బాగా స్వాములైన కళాకారులను పెద్ద ఎత్తున ప్రోగు చేసి, హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ కళాకారుల,కళా ప్రదర్శన చేయించి తెలంగాణ సుప్రసిద్ధ కవి జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గేయ రచయిత అయిన డాక్టర్ అందెశ్రీ సుప్రసిద్ధ విప్లవ గాయకురాలైన, విములక్క గారి చేతుల మీదగా కళాకారులకు న్యూస్ ఛానల్ ద్వారా అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. అదేవిధంగా వివిధ పాఠశాలలలో ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. గత 8సంవత్సరాల నుండి మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్టులో సహచారినిగా పనిచేస్తూ మరియు సామాజిక సేవ చేస్తున్న సందర్భంలో తన యొక్క సేవలను గుర్తించి,డిసెంబర్ నెల 24వ తేదీ మంగళవారం నాడు ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ మరియు ఎమర్జింగ్ అవార్డు కౌన్సిల్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా భవన్లో గౌరవ డాక్టరేట్ అవార్డును గోవా హైకోర్టు జడ్జి డాక్టర్ సయోనార టెల్నాడ్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ అవార్డు రావడం పట్ల కళాశాలలోని సెక్రెటరీ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ కందిమల్ల కృష్ణారావు, యాజమాన్యం, అధ్యాపకులు ఆయన ఘనంగా అభినందించి సత్కరించారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి... అదనపు కలెక్టర్ శ్రీజ.

**సత్తుపల్లి డిసెంబర్28 ప్రజా జ్యోతి.**



ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ప్రక్రియను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇద్దరమ్మ ఇండ్ల యాప్ ద్వారా చేస్తున్న సర్వే ప్రక్రియను, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తుదారులతో మాట్లాడుతూ,అధికారుల సర్వే సమయంలో అడిగిన సమాచారం,డాక్యుమెంట్లు సర్వేకు వస్తున్నట్లు ముందుగా సమాచారం అందించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటికి వచ్చిన ఎన్యూమేరేటర్లతో సహకరించి,అడిగిన పూర్తి సమాచారం తెలపాలని, అప్పుడే సమాచార సేకరణ త్వరగా పూర్తవుతుందని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని, లక్ష్యం మేరకు ప్రతిరోజు సర్వే పూర్తి చేయాలని, ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని,డాక్యుమెంట్లు ప్రకారం యాప్ లోని ప్రతి కాలం సరిగ్గా పూరించాలని, అధికారులకు సూచించారు. ఆమె వెంట డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు,ఎంపీడీవో చిన్న నాగేశ్వరావు,ఎంపీఓ కృష్ణ, సెక్రెటరీ సీతారాములు ఉన్నారు.

# పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్ చౌదరి

**తల్లాడ, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ చొరవతో మంజూరైన సిసి రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యమైన పద్ధతిలో త్వరత గతిన పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ్ వెంకటయ్య, కిన్నెర శీను, వంగూరి భూషణం, తోట శ్రీకాంత్, వారాల అజయ్, బుజ్జి బాబు పాల్గొన్నారు.